సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
19వ వసంతంలోకి..
www.suryaaepaper.com

EVENING EDITION
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
మంగళవారం
17-03-2026
పేజీలు: 02



## నేనే పెద్ద ట్రెండింగ్ స్టార్

### బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

ఎక్కడున్నా తనదైన పంచ్ డైలాగులతో నవ్వులు పూయించే అలవాటున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి... నేడు బడ్జెట్ సమావేశాల వేళ కూడా అదే జోష్‌ను కొనసాగించారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో తనకున్న క్రేజ్ గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెగ వైరల్ అవుతున్నాయి. "అసలు సోషల్ మీడియాను ప్రమోట్ చేస్తోంది నేనే.. ఇప్పుడు నేనే పెద్ద ట్రెండింగ్ స్టార్‌ను" అంటూ మల్లారెడ్డి నవ్వులు పూయించారు. ఇక సినిమాల్లో నటించే అవకాశం గురించి అడిగిన ప్రశ్నకు ఆయన అదిరిపోయే సమాధానం ఇచ్చారు. "నాకు ఒకరు సినిమా అవకాశం ఇవ్వడం ఏంటి..? నేనే ఒక పెద్ద స్టార్‌ను" అని అన్నారు. ఒకవేళ సినిమా చేయాలనిపిస్తే ఎవరి కోసమో వేచి చూడనని, అవసరమైతే తన సినిమాను తానే సొంతంగా తీస్తానని చెప్పారు.

# కాంగ్రెస్ రెండున్నరేళ్ల పరిపాలన మొత్తం..

# ఎగ్గొట్టు.. చెడగొట్టు..

# కూలగొట్టు అన్నట్లుంది

**హామీలు ఎగ్గొట్టు..**

**ఉన్న పథకాలను చెడగొట్టు..**

**కట్టిన వాటిని కూలగొట్టు!**




ఉగాదులు, ఉషస్సులు వస్తున్నాయ్.. పోతున్నాయ్.. ప్రజల జీవితాల్లో వెలుగులేవని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వం డిజాస్టర్ పాలన సాగిస్తోందని మండిపడ్డారు. ఎగ్గొట్టు, కూలగొట్టు, చెడగొట్టు.. ఇదీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎగనామాలు.. పంగనామాలు.. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీల కోసం కోటి 25 లక్షల మంది చేసుకున్న ప్రజాపాలన దరఖాస్తులు ఏమయ్యాయని కేటీఆర్ ప్రశ్నించారు. గ్యారంటీ కార్డులు బాకీ కార్డులుగా మారి వెక్కిరిస్తున్నాయని అన్నారు. ఇండియా క్రికెట్‌లో టీ20 వరల్డ్ కప్ గెలిచింది.. అదే 420 వరల్డ్ కప్ పెడితే కాంగ్రెస్ ఫస్ట్ వస్తుందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చారాణా పని చేసి.. బారాణ చేసినట్లుగా చెప్పకుంటుందని అన్నారు. నేనే రాజు.. నేనే మంత్రి అని మిడిసి పడితే మూటకట్టుకుని పోతారని వ్యాఖ్యానించారు. సంక్షేమ పథకాలకు సంబంధించి తొలి సంతకం చేసిన ఫైల్ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. మాయమైన ఫైల్ కోసం సిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మూసీలో ముంచుతున్న ఇండ్లకు జీరో వాల్యూ కాదు.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక చేసిన తొలి సంతకానికి జీరో వాల్యూ అని తెలిపారు. కాంగ్రెస్ గ్యారంటీ కార్డులకు, డిక్లరేషన్లకు ప్రజల్లో జీర వాల్యూ అని అన్నారు. విశ్వసనీయత కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జీరో వాల్యూ అని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడితే కర్ణుడిని అని చెప్పకంటున్నాడని.. ఆయన ఎన్నికల ముందు దానకర్ణ.. ఇప్పుడు కుంభకర్ణ అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. డిక్లరేషన్ల కోసం ఢిల్లీ నుంచి విమానాలు వేసుకుని వచ్చారని.. కానీ వాటిని అమలు మాత్రం చేయడం లేదని అన్నారు. ఇక తెలంగాణ ప్రజల సొమ్మును పక్క రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రచారం కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు. కేటీఆర్ విమర్శలను మంత్రులు సమర్థవంతంగా తిప్పికొట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన లక్షల కోట్ల అప్పులకు తాము అసలు, వడ్డీలు కడుతూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి గుర్తుచేశారు. రూ.22,500 కోట్లతో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు కట్టిస్తున్నామని, 53 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని వివరించారు. కేవలం 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశామని స్పష్టం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, యంగ్ ఇండియా స్కూల్స్, కొత్త రేషన్ కార్డులు ఇచ్చినందుకు ధన్యవాదాలు చెప్పాలని కేటీఆర్‌కు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హితవు పలికారు. కేటీఆర్‌ది "ఊకదంపుడు ఉపన్యాసం" అని మండిపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే తాము ఢిల్లీకి వెళ్తున్నామని, బీఆర్ఎస్ లాగా కేసుల నుంచి తప్పించుకోవడానికి కాదని మంత్రి శ్రీధర్ బాబు ఎద్దేవా చేశారు. ఐటీ ఎగుమతుల విషయంలో ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోందని కేటీఆర్ ఆరోపించారు. మంత్రి బయట ఒక రకంగా, గవర్నర్ ప్రసంగంలో మరో రకంగా (రూ.7 వేల కోట్లు తగ్గాయని) చెప్పడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. మొత్తానికి, అభివృద్ధి విషయంలో ఇరుపక్షాలు గణాంకాలతో ఒకరినొకరు విమర్శించుకోవడంతో సభలో వాతావరణం వేడెక్కింది.



## విజయ్ పార్టీపై రజనీకాంత్‌పై వ్యాఖ్యలు

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సినీ నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే), బీజేపీ మధ్య పొత్తు కుదరవచ్చన్న ఊహాగానాలకు దాదాపుగా తెరపడింది. సూపర్‌స్టార్ రజనీకాంత్‌పై టీవీకే నేత చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ఈ చర్చలకు పెద్ద అడ్డంకిగా మారాయి. ఈ వ్యాఖ్యల దుమారంతో బీజేపీ, అన్నాడీఎంకే నేతలు బహిరంగంగానే విజయ్ పార్టీని విమర్శిస్తుండటంతో కూటమి ఏర్పాటు అవకాశాలు సన్నగిల్లాయి. ఈ వివాదంపై అధికార డీఎంకే గానీ, రజనీకాంత్ గానీ ఇప్పటివరకు స్పందించలేదు. గత కొన్ని వారాలుగా టీవీకే, బీజేపీ మధ్య తెరవెనుక చర్చలు జరుగుతున్నట్లు ప్రచారం సాగింది. అధికార డీఎంకేను ఎదుర్కొనేందుకు టీవీకేకు 80 సీట్లు, డిప్యూటీ సీఎం పదవిని బీజేపీ ఆఫర్ చేసిందని వార్తలు వచ్చాయి. అయితే, విజయ్ ముఖ్యమంత్రి పదవిని ఆశించారని కూడా కథనాలు వెలువడ్డాయి. ఈ వార్తలను టీవీకే నేతలు ఖండిస్తున్నప్పటికీ కరూర్ ర్యాలీ తొక్కిసలాట కేసులో సీబీఐ విచారణకు విజయ్ ఢిల్లీ వెళ్లడంతో ఈ ప్రచారం మరింత ఊపందుకుంది.




## నిమ్మకాయ జ్యూస్ కు గ్యాస్ ఛార్జ్..!

### షాక్ అయిన కస్టమర్లు

బెంగళూరు లోని ఓ కేఫ్ లో "గ్యాస్ క్రైసిస్ ఛార్జ్" పేరిట 5% ఎక్స్ ట్రా వసూలు చేసిన యాజమాన్యం.నిమ్మరసానికి గ్యాస్ ఛార్జ్ ఏంటి. ?!! అంటూ.. ఆగ్రహం వ్యక్తం చేసిన కస్టమర్లు. బిల్లు ఫొటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసారు.ఫోటో వైరల్ కావడంతో హోటల్ యాజమాన్యం పై ప్రభుత్వానికి ఫిర్యాదులు చేస్తూ విమర్శలు చేసిన నెటిజన్లు..స్పందించిన రాష్ట్ర ఆహార, పౌర సరఫరాలు మరియు వినియోగదారుల హక్కుల కమిషన్.. వివరణ కోరుతూ నోటీసులు జారీ.నిమ్మకాయ జ్యూస్ తయారీలో గ్యాస్ వినియోగం తక్కువగా ఉండే సందర్భంలో ఇలాంటి ఛార్జ్ విధించడం ఏమిటని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయాన్ని వారు సోషల్ మీడియాలో పంచుకోవడంతో అది వేగంగా వైరల్ అయింది. అనేక మంది నెటిజన్లు ఈ చర్యను తప్పుబట్టారు. కొందరు హోటల్ యాజమాన్యం అనవసరంగా కస్టమర్లపై భారం మోపుతోందని విమర్శించగా, మరికొందరు ఇలాంటి చర్యలు వినియోగదారుల హక్కులకు విరుద్ధమని అభిప్రాయపడ్డారు.



## ప్రమాదంలో తండ్రి మృతి, కూతురు పరీక్షకు

విశాఖ గాజువాకలో ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కోరాడ రామకృష్ణ అనే వ్యక్తి మృతి చెందాడు. శ్రీనగర్ ప్రాంతానికి చెందిన రామకృష్ణ, తన కూతురు అనుపమతో కలిసి సింహాచలం వెళ్తుండగా, బీహెచ్పీవీ హైవే జంక్షన్ వద్ద గంగవరం పోర్ట్ నుంచి వస్తున్న లారీ వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో రామకృష్ణ లారీ చక్రాల కింద నలిగి మృతి చెందగా, అతని కూతురు అనుపమ స్వల్ప గాయాలతో బయటపడింది. తండ్రి మరణించిన కొద్ది గంటల్లోనే టెన్త్ పరీక్షకు హాజరైంది.

## చిన్నారి ప్రాణం తీసిన కుక్కకాటు

## రూ.50 లక్షలు ఖర్చు చేసినా దక్కని ప్రాణం



జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం కోటిలింగాల గ్రామంలో ఒక విషాద ఛాయలు అలుముకున్నాయి. 15 నెలల క్రితం కుక్కకాటుకు గురైన ఓ ఎనిమిదేళ్ల బాలుడు అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. టీకా వేయించినా, రూ.50 లక్షలు ఖర్చు చేసినా బాలుడి ప్రాణం మాత్రం దక్కలేదు. దీంతో చిన్నారి కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది. వివరాల్లోకి వెళితే.. కోటిలింగాలకు చెందిన మంచికట్ల శ్రీనివాస్-మాధవి దంపతులకు కుమారుడు మణితేజ, కుమార్తె ఉన్నారు. శ్రీనివాస్ హైదరాబాద్ నగరంలోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగిగా పని చేస్తున్నారు. 2024 డిసెంబరు 26న సమీప బంధువుల వివాహం ఉండగా స్వగ్రామానికి వచ్చారు. అందరూ పెళ్లి వేడుకల్లో బిజీగా ఉండగా.. ఆరు బయట తోటి చిన్నారులతో ఆడుకుంటుండగా మణితేజ ఎడమవైపు మెడ, భుజం మధ్య భాగంలో కుక్క కరిచింది. దీంతో మణితేజను వెంటనే సమీపంలోని హాస్పిటల్ తరలించి రేబిస్ టీకా ఇప్పించారు. ఆ తర్వాత 20 రోజులకు సంక్రాంతి సెలవులకు మళ్లీ ఇంటికి వచ్చిన తర్వాత మణితేజకు అకస్మాత్తుగా ఉన్నట్లుండి జ్వరం వచ్చింది. చికిత్స కోసం వెంటనే జగిత్యాలలోని ప్రవేటు హాస్పిటల్ తీసుకెళ్లగా శ్వాస ఇబ్బందిగా మారింది. ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఓ కార్పొరేట్ ఆసుపత్రికి తరలించారు. వెన్నెముక నుంచి మెదడుకు వెళ్లే నరం దెబ్బతిన్నట్లు అక్కడి డాక్టర్లు వెల్లడించారు. ఆ రోజు నుంచి పూర్తిగా వెంటిలేటర్‌పైనే మణితేజకు చికిత్స అందించారు. కొడుకు ప్రాణాన్ని కాపాడుకునేందుకు శ్రీనివాస్ స్తోమతకు మించి రూ.50 లక్షలకుపైగా ఖర్చు చేశాడు. అయినా బాలుడి ప్రాణం దక్కలేదు.

## ఉచితంగా గ్యాస్ సిలిండర్



మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం ఉజ్వల యోజన పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్‌తో పాటు రూ.550కే గ్యాస్ సిలిండర్ అందిస్తోంది. మీరు ఈ పథకంలో అర్హులుగా ఉంటే గ్యాస్ కనెక్షన్ ఉచితంగా అందిస్తారు. బయట డిస్ట్రిబ్యూటర్లు గ్యాస్ కనెక్షన్ కోసం రిజిస్ట్రేషన్ ఛార్జీలు లాంటివి వసూలు చేశారు. కానీ ఈ పథకం ద్వారా ఫ్రీగా గ్యాస్ కనెక్షన్ పొందవచ్చు. ఇక ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ రూ.వెయ్యి వరకు ఉండగా. ఈ పథకంలో చేరితే కేవలం రూ.550కే గ్యాస్ సిలిండర్ అందుతుంది. కనెక్షన్ తీసుకునేటప్పుడు తొలి సిలిండర్ ఉచితంగా అందిస్తారు.

## వింటేజ్ పవర్‌స్టార్‌ని చూస్తారు


'పవన్‌కల్యాణ్ సినిమా అనగానే కథ కూడా వినకుండా ఓకే చెప్పాను. ఇండస్ట్రీకి వచ్చిన నాటి నుంచి పవన్ స్టార్‌డమ్ గురించీ, పవనిజం గురించి వింటూవుండేదాన్ని. ఆయనతో ఒక్క సినిమా అయినా చేయాలని కలలు కనేదాన్ని. 'ఉస్తాద్ భగత్‌సింగ్'తో నా కల నిజమైంది' అంటూ ఆనందం వెలిబుచ్చింది నటి రాశీఖన్నా. పవన్‌కల్యాణ్‌కి జోడీగా ఆమె నటించిన 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రం ఈ నెల 29న విడుదల కానుంది. ఈ సందర్భంగా సోమవారం రాశీఖన్నా మీడియాతో ముచ్చటించింది. ''గబ్బర్‌సింగ్' లాగే ఇది కూడా చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది. ఇదొక ఫ్యామిలీ సినిమా. ఇందులో వింటేజ్ పవర్‌స్టార్‌ని చూస్తారు. ఇందులో నా పాత్ర పేరు శ్లోక. మోడరన్ అమ్మాయి. కథలో ప్రాధానత్య ఉన్న పాత్ర. దర్శకుడు హరీశ్‌శంకర్ ఈ సినిమాను అద్భుతంగా తీర్చిదిద్దారు.



సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM

# Iranలో ఉన్న భారతీయులకు కీలక హెచ్చరిక.. బోర్డర్ వైపు వెళ్లొద్దని సూచన!

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో Iranలో ఉన్న భారతీయుల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో Tehranలోని భారతీయ రాయబార కార్యాలయం అక్కడ చదువుకుంటున్న భారతీయ విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించింది. అలాగే అవసరమైతే సరిహద్దులు దాటి ఇతర దేశాల ద్వారా స్వదేశానికి వెళ్లాలని సూచించింది. అయితే ముందస్తు సమాచారం ఇవ్వకుండా లేదా రాయబార కార్యాలయంతో సమన్వయం లేకుండా ఎవరూ కూడా సరిహద్దు దాటకూడదని స్పష్టం చేసింది.రాయబార కార్యాలయం సహకారం లేకుండా సరిహద్దు దాటి దేశం విడిచి వెళ్లే ప్రయత్నం చేస్తే ఇమిగ్రేషన్ సంబంధిత సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది. కొన్ని సందర్భాల్లో ఒకసారి దేశం దాటిన తర్వాత కూడా తాము సహాయం చేయలేని పరిస్థితులు రావచ్చని తెలిపింది. అందుకే ఇరాన్‌లో ఉన్న భారతీయులు తప్పనిసరిగా రాయబార కార్యాలయంతో సంప్రదింపులు జరిపి వారి సూచనలు పాటించాలని సూచించింది. ఇదిలా ఉండగా, Iran నుంచి ఇప్పటివరకు 550 మంది భారతీయులు Armeniaకు చేరుకున్నట్లు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి Randhir Jaiswal తెలిపారు. వీరిలో 284 మంది పర్యాటకులు ఉన్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మరో 90 మంది భారతీయులు Azerbaijanకు వెళ్లినట్లు వెల్లడించారు.యుద్ధ ఉద్రిక్తతల నేపథ్యంలో Strait of Hormuzను ఇరాన్ మూసివేసిన సంగతి తెలిసిందే. దీంతో ఆ మార్గంలో నౌకల రాకపోకలు సురక్షితంగా కొనసాగేందుకు ప్రపంచ దేశాలు ముందుకు రావాలని Donald Trump ఇటీవల పిలుపునిచ్చారు. అయితే ఈ అంశంపై అమెరికా—భారత్ మధ్య ఇప్పటివరకు ఎలాంటి అధికారిక చర్చలు జరగలేదని రణ్ధీర్ జైశ్వల్ స్పష్టం చేశారు.





## 'కెడి డెవిల్' సాంగ్ వివాదం

"కాదేది బూతుకు అనర్హం" అన్న సినీ కవి మాటలను నిజం చేస్తూ కొందరు సినిమాల్లో బోల్డ్ కంటెంట్ పెంచుతున్నారని విమర్శలు వస్తున్నాయి. తాజాగా కన్నడ పాన్ ఇండియా చిత్రం 'కెడి డెవిల్' నుంచి విడుదలైన 'సర్కే చునర్ తేరి సర్కే' పాట ఇప్పుడు సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ పాట హిందీ వెర్షన్‌ను తెలుగు ప్రముఖ గాయని మంగ్లీ ఆలపించారు. కెవిఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే మంచి అంచనాలు ఉన్నాయి. ఎందుకంటే ఇదే బ్యానర్ నుంచి త్వరలో 'జన నాయకుడు', 'టాక్సిక్', అలాగే మెగాస్టార్‌తో దర్శకుడు బాబీ కొల్లి చేయబోయే సినిమా కూడా రాబోతున్నాయి. దీంతో 'కెడి డెవిల్'పై కూడా భారీ హైప్ ఏర్పడింది.

## ఛాతిలో గన్‌తో కాల్చుకున్న వ్యక్తి.. ఢిల్లీ వీడియో వైరల్

ఢిల్లీలో రీల్స్ పిచ్చి ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. తన స్నేహితుడు వీడియో తీస్తుండగా, పవన్ అనే యువకుడు గన్‌ను లోడ్ చేస్తూ స్టైలిష్‌గా కెమెరాకు ఫోజులిచ్చాడు. ఆ గన్‌ను కాల్చవద్దని స్నేహితుడు హెచ్చరిస్తున్నప్పటికీ, అతను వినకుండా తన ఛాతిపైనే కాల్చుకున్నాడు. బుల్లెట్ నేరుగా గుండెలోకి దూసుకుపోవడంతో పవన్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, ఆ తుపాకీ ఎక్కడి నుంచి వచ్చిందనే కోణంలో విచారణ జరుపుతున్నారు.ఆ సమయంలో వీడియో తీస్తున్న వ్యక్తి ఫైరింగ్ చేయవద్దు అంటాడు. కానీ కొన్ని క్షణాల తర్వాత ఆ వ్యక్తి గన్‌ను ఛాతిలో ఎడమవైపు పెట్టుకుని కెమెరాకు స్మైల్ ఇస్తూ ట్రిగ్గర్‌ను సడెన్‌గా నొక్కేస్తాడు. అతని శరీరం నుంచి రక్తం చిందే మూమెంట్ కూడా వీడియోకు చిక్కింది. గన్‌తో కాల్చుకున్న వ్యక్తిని పవన్‌గా గుర్తించారు. న్యూ అశోక్ నగర్‌లో ఈ ఘటన జరిగింది. ఆస్పత్రికి తీసుకెళ్లగా ఆ వ్యక్తి మరణించినట్లు తేల్చారు.



వీడియోలో ఉన్న పిస్తోల్‌కు లైసెన్స్ ఉంది. ఆ వీడియో తీస్తున్న వ్యక్తిదే ఆ పిస్తోల్. ఈ ఘటనకు చెందిన దర్యాప్తు చేపడుతున్నారు.



## ఆస్పత్రిపై దాడి యుద్ధ నేరమే: రషీద్ ఖాన్

ఆఫ్ఘనిస్తాన్‌లో ఓ డ్రగ్స్ చికిత్సాలయంపై సోమవారం రాత్రి పాకిస్థాన్ ఆకస్మిక దాడి చేసింది. ఆ దాడి వల్ల కాబూల్‌లోని ఆస్పత్రిలో 400 మంది మృతిచెందగా, మరో 250 మంది గాయపడ్డారు. డ్రగ్ రిహాబిలిటేషన్ ఆస్పత్రిపై రాత్రి 9 గంటలకు దాడి జరిగినట్లు ఆఫ్ఘన్ ప్రభుత్వ ప్రతినిధి హమ్‌దుల్లా ఫిత్రత్ తెలిపారు. అయితే ఈ ఘటన పట్ల ఆఫ్ఘన్ క్రికెటర్ రషీద్ ఖాన్ స్పందించారు. పాక్ మిలిటరీ చర్యను ఆయన ఖండించారు. పాకిస్థాన్ వైమానిక దాడుల వల్లే ప్రాణనష్టం జరిగినట్లు ఆ క్రికెటర్ చెప్పారు. పవిత్రమైన రంజాన్ మాసం సమయంలో ఈ దాడి జరగడం దారుణమన్నారు. తన ఎక్స్ అకౌంట్‌లో రషీద్ ఖాన్ రియాక్ట్ అయ్యారు. సాధారణ పౌరులు చనిపోవడం బాధగా ఉన్నట్లు చెప్పారు. ఇండ్లను, విద్యా సంస్థలను, వైద్య కేంద్రాలను కావాలని లేదా అనుకోకుండా అటాక్ చేసినా అది యుద్ధ నేరమే అవుతుందని రషీద్ పేర్కొన్నారు. రంజాన్ పవిత్ర మాసం వేళ మనుషుల ప్రాణాలు విలువ ఇవ్వకుండా వ్యవహరిస్తున్న తీరు తీవ్రంగా కలచివేస్తున్నట్లు చెప్పారు. దీని వల్ల వైరం, ద్వేషం పెరుగుతుందన్నారు. ఐక్యరాజ్యసమితి, ఇతర మానవ హక్కుల సంఘాలు ఈ ఘటన పట్ల దర్యాప్తు చేపట్టాలని కోరారు. నిందితులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి కష్ట సమయంలో ఆఫ్ఘన్ ప్రజలకు అండగా ఉండనున్నట్లు చెప్పారు.




## 'కటాలన్' ఫస్ట్ గ్లింప్స్

మలయాళ స్టార్ హీరో ఆంటోనీ వర్గీస్ పెపే కథానాయకుడిగా నటిస్తున్న సరికొత్త యాక్షన్ థ్రిల్లర్ 'కటాలన్'. 'మార్కో' వంటి భారీ యాక్షన్ సినిమాను అందించిన క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. షరీఫ్ మహమ్మద్ దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ సినిమాలో ఆంటోని వర్గీస్ ఏనుగు దంతాలు అక్రమ రవాణ చేసే స్మగ్లర్‌గా కనిపించబోతున్నాడు. ఇందులో మన టాలీవుడ్ నటుడు సునీల్ మరియు 'వేట్టయన్' ఫేమ్ దుషారా విజయన్ కీలక పాత్రల్లో నటిస్తుండటం విశేషం. ఈ చిత్రం సమ్మర్ కానుకగా మే నెలలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.





## 'డూన్ 3' ఫస్ట్ లుక్

హాలీవుడ్ సెన్సేషనల్ మూవీ 'డూన్' ఫ్రాంచైజీ నుంచి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 'డూన్: పార్ట్ త్రీ' ఫస్ట్ లుక్ వచ్చేసింది. ఈ చిత్రంలో ప్రధాన నటుడు ఆస్కార్ నామినేటేడ్ టిమోతీ చాలమెట్ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఈ క్రేజీ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఈ మూడవ భాగం ఫ్రాంక్ హెర్బర్ట్ రాసిన 'డూన్ మెస్సయ్య' నవల ఆధారంగా తెరకెక్కుతోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో టిమోతీ చాలమెట్ (పాల్ అట్రిడెస్) చాలా ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నారు. మునుపటి భాగాల కంటే ఇందులో ఆయన పాత్ర మరింత వైల్డ్‌గా ఉండబోతున్నట్లు, ముఖంపై యుద్ధ గాయాలతో గంభీరంగా కనిపిస్తోంది. దర్శకుడు డెనిస్ విల్నెయువ్ ఈ కథను రెండో భాగం ముగిసిన 12 ఏళ్ల తర్వాత నుంచి చూపించబోతున్నట్లు సమాచారం.

## మత మార్పిడి చేస్తే ఇక ఏడేళ్లు జైలుకే

రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛకు, మత మార్పిడి అక్రమాలకు మధ్య ఉన్న సన్నని గీతను మహారాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు చట్టరూపంలో స్పష్టం చేసింది. వివాహం పేరిట ప్రలోభ పెట్టి మహిళలను మోసం చేయడం, బలవంతంగా మతం మార్చడం వంటి అరాచకాలను అరికట్టేందుకు 'మత స్వేచ్ఛ బిల్లు'ను ప్రభుత్వం తెరపైకి తెచ్చింది. ముఖ్యంగా ఎవరి చేతనైనా బలంవంతంగా, మోసాలు చేసి, ప్రలోభ పెట్టి మతాలను మారిస్తే ఏడేళ్ల జైలుశిక్షతో పాటు రూ. 5 లక్షల వరకు జరిమానా విధించనున్నారు. ఈ కొత్త చట్టం ప్రకారం మత మార్పిడి ఉల్లంఘనలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు ఖరారు చేశారు. పెళ్లి పేరుతో చట్టవిరుద్ధంగా మతం మార్పిస్తే 7 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ. 1 లక్ష జరిమానా విధిస్తారు. అలాగే మైనర్లు, మహిళలు, ఎస్సీ/ఎస్టీ వర్గాలకు చెందిన వారిని లక్ష్యంగా చేసుకుని మార్పిడిలకు పాల్పడితే 7 ఏళ్ల జైలుశిక్షతో పాటు రూ. 5 లక్షల భారీ జరిమానా ఉంటుంది. అంతేకాకుండా సామూహికంగా మత మార్పిడిలు చేసినా అదే ఏడేళ్ల జైలు శిక్ష, రూ. 5 లక్షల జరిమానా విధిస్తారు. ఒకే నేరాన్ని మళ్లీ మళ్లీ చేసేవారికి శిక్షా కాలాన్ని 10 ఏళ్లకు పెంచుతూ నిబంధనలు రూపొందించారు.అసెంబ్లీలో బిల్లును ఉద్దేశించి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడుతూ.. "ఈ చట్టం ఏ మతానికీ వ్యతిరేకం కాదు. బలవంతపు మార్పిడిల వల్ల మోసపోతున్న మహిళల సంరక్షణ కోసమే దీనిని తెచ్చాం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రకారం ఎవరైనా తమకు నచ్చిన మతాన్ని అనుసరించవచ్చు. కానీ ఇతరులను మోసపూరితంగా మార్చే హక్కు ఎవరికీ లేదు" అని పేర్కొన్నారు. సుప్రీం కోర్టు తీర్పులను కూడా ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు. బాధితులు లేదా వారి బంధువులు ఫిర్యాదు చేయవచ్చని, కొన్ని సందర్భాల్లో పోలీసులు స్వయంగా స్పందిస్తారని ఆయన తెలిపారు.ఈ బిల్లుకు ఆశ్చర్యకరంగా ప్రతిపక్ష శివసేన (యూబీటీ) మద్దతు తెలిపింది. ఇది సమగ్రమైన బిల్లు అని, ఏ మతాన్ని లక్ష్యం చేసుకోవడం లేదని ఎమ్మెల్యే భాస్కర్ జాదవ్ పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీ సభ్యులు ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది రాజ్యాంగం కల్పించిన గోప్యతకు భంగం కలిగిస్తుందని అసమ్ షేక్, అబూ అసిమ్ అజ్మీ వంటి నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా.. మతం మారాలనుకునే వ్యక్తి 60 రోజుల ముందుగా జిల్లా మెజిస్ట్రేట్‌కు నోటీసు ఇవ్వాలని, మార్పిడి తర్వాత 21 రోజుల్లోగా అధికారులకు సమాచారం ఇవ్వాలని హోం శాఖ సహాయ మంత్రి పంకజ్ భోయర్ వివరించారు.



## కూకట్‌పల్లిలో భారీ దోపిడీ

హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లిలో నిన్న రాత్రి సినిమా ఫక్కీలో భారీ దోపిడీ జరిగింది. ఇద్దరు వ్యక్తుల కళ్లలో కారం చల్లిన దుండగులు, వారి వద్ద ఉన్న రూ. కోటి నగదును అపహరించుకుపోయారు. ఈ ఘటన ఏకంగా ఏసీపీ కార్యాలయానికి సమీపంలోనే జరగడం తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే.. బహదూర్‌పురాకు చెందిన ఎండీ ఖుస్రు (42), ఎండీ అజీముద్దీన్ (38) అనే ఇద్దరు ఏసీ మెకానిక్‌లు సోమవారం రాత్రి ద్విచక్ర వాహనంపై జీడిమెట్లకు బయలుదేరారు. వారు గోల్డ్ డ్రాప్ ఆయిల్ కార్టన్ బాక్సులో రూ. కోటి నగదును తరలిస్తున్నారు. రాత్రి సుమారు 9:40 గంటల సమయంలో కూకట్‌పల్లి మెట్రో పిల్లర్ నంబర్ 837 వద్దకు రాగానే, రెండు మోటార్ సైకిళ్లపై వచ్చిన నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు వారిని అడ్డగించారు. వెంటనే వారి కళ్లలోకి కారం పొడి చల్లి దాడికి పాల్పడ్డారు. బాధితులు తేరుకునేలోపే, వారి వద్ద ఉన్న నగదు బాక్సును లాక్కొని అక్కడి నుంచి పరారయ్యారు. దాడిలో బాధితులకు కంటి సమస్యలు తప్ప తీవ్ర గాయాలు కాలేదు. బాధితుల ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ దోపిడీ వెనుక హవాలా లావాదేవీలు ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితులను పట్టుకునేందుకు నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తూ, నిందితుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.



## హాట్ లుక్‌లో నభా

టాలీవుడ్ హీరోయిన్ నభా నటేష్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. కన్నడ సినిమాలతోనే హీరోయిన్ గా అరంగేట్రం చేసిన ఈ ముద్దుగుమ్మ తెలుగులోనే బాగా గుర్తింపు తెచ్చుకుంది. 2018లో నన్ను దోచుకుందువటే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది నభా. మొదటి సినిమాలోనే అందం, అభినయం పరంగా మంచి మార్కులు కొట్టేసింది.అదుగో, ఇస్మార్ట్ శంకర్, సోలో బ్రతుకే సో బెటర్, అల్లుడు అదుర్స్, మ్యాస్ట్రో సినిమాలతో మెప్పించింది నభా నటేష్. అయితే తార 2021-24 ల మధ్య అసలు సినిమాలు చేయలేదీ అందాల తార.ఒక యాక్సిడెంట్ లో గాయపడిన ఈ బ్యూటీ చాలా రోజుల వరకు ఇంటికే పరిమితమైంది. ఇక డార్లింగ్స్ తో రీ ఎంట్రీ ఇచ్చిన ఈ అందాల తార ఇప్పుడు రెండు భారీ పాన్ ఇండియా చిత్రాలు స్వయంభు, నాగబంధంలో నటిస్తోంది.